
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 35.8 । కనిష్ఠం 24.5

నిజామాబాద్
జిల్లా వార్తలు

7 బుధవారం 9 అక్టోబరు 2024





● బతుకమ్మలతో మేయర్..

వైభవంగా పూల పండుగ

● నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ● పాల్గొన్న మేయర్



నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 8: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో మంగళవారం మహిళా ఉద్యోగులు బతుకమ్మను ఆడారు. నగర మేయర్ దండు నీతూకిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ మహిళలకు పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. ఏటా తొమ్మిది రోజుల పాటు వాడ వాడల్లో మహిళలు ఈ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాందేవ్‌వాడ సాయిసంతోషి ఆలయంలో..

బతుకమ్మ వేడుకల్లో భాగంగా నాందేవ్‌వాడ సాయిసంతోషి ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మహిళలు బతుకమ్మను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



● నగర మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు





● మున్సిపల్ కార్యాలయంలో..



● నాందేవ్‌వాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



● బోధన్ బస్ డిపో ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళా సిబ్బంది

ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, పక్కన కలెక్టర్, అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో కలిసి ధాన్యం సేకరణపై సమీక్షించారు. అధికారులకు కొనుగోళ్లపై దిశానిర్దేశం చేశారు. కొనుగోలు కేంద్రం నుంచి మిల్లుల కేటాయింపుల వరకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. గతంలోలాగా కొనుగోలు చేసే సమయంలో కడతా పేరిట తగ్గించడం, రైతులను ఇబ్బందులు చేయడం మానుకోవాలన్నారు. పారదర్శకంగా ధాన్యం సేకరించాలని అన్నారు. నిర్ణీత సమయంలోనే డబ్బులను జమ చేయాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లను అందుబాటులో ఉంచడంతో పాటు ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ కొనుగోళ్లను పూర్తి చేయాలన్నారు.

భారీగా వరి సాగు విస్తీర్ణం : కలెక్టర్

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో వరి భారీగా సాగు చేశారని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సన్న రకాల ధాన్యం ఎక్కువగా వస్తుందన్నారు. ఆ సీజన్‌లతో పోలిస్తే ఎక్కువ మొత్తంలో ధాన్యం సేకరించాల్సి ఉంటుందన్నారు. సన్నరకాలు, దొడ్డు రకాలను సేకరించేందుకు వేర్వేరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొనుగోలుకు సంబంధించిన వేయింగ్ మిషన్, వివరాలను నమోదు చేసేందుకు ట్యాబ్‌లను అన్ని కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్‌మిల్లులకు పంపించాలన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. ధాన్యం సేకరించిన సమయంలోనే ప్రైవేటు వ్యక్తుల నుంచి ధాన్యం కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దొడ్డురకం ధాన్యం కలువకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వలను రైస్‌మిల్లులకు పంపించే ముందే బస్తాలపై ధాన్యానికి సంబంధించిన రకానికి కోడ్ నెంబర్లు వేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, డీఎస్‌వో అర్వింద్‌రెడ్డి, డీసీవో శ్రీనివాస్, డీఎం రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, రైస్‌మిల్లర్ల ప్రతినిధులు దయానంద్ గుప్తా, మోహన్‌రెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు, ఇతర నేతలు పాల్గొన్నారు.



నందిపేట పాతూర్‌లో దుర్గాదేవిని కరెన్సీ నోట్లతో అలంకరించిన నిర్వాహకులు

రూ.1.61కోట్ల కరెన్సీనోట్లతో అమ్మవారి అలంకరణ

నందిపేట, అక్టోబరు 8: శరన్నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలోని పాతూర్ శ్రీ ఓంకార రూపిణి దుర్గాదేవిని సుమారు రూ.1.61కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరించారు. రూ.500, రూ.200 రూ100, నోట్లతో హారం, పూలమాల ఆయారు చేసి అమ్మవారి మెడలో వేశారు. అలాగే మండపాన్ని సైతం కరెన్సీ నోట్లతో తయారు చేశారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం లక్ష్మీదేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు, భక్తిగీతాలతో దేవిని వేడుకున్నారు. అలాగే మండల కేంద్రంలోని సుభాష్ నగర్‌లో శక్తిరూపిణి దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను సైతం రూ.1.50కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఉత్సవాలలో భాగంగా పలు గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు త్వరలోనే బహుమతులు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



జిల్లా కేంద్రంలోని మమ్మదేవి ఆలయంలో ఒక్క రూపాయితో మొదలుకొని 500 రూపాయల నోట్ల కరెన్సీతో అమ్మవారిని అలంకరించిన దృశ్యం

కొత్త కొలువులకు నేడు నియామక పత్రాలు

ఉమ్మడి జిల్లాలో 465 ఉపాధ్యాయ పోస్టులకు నేడు ఉత్తర్వులు

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్న నూతన ఉపాధ్యాయులు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: డీఎస్సీ-2024 ఫలితాలను ఇటీవల ప్రకటించగా కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు బుధవారం నియామక పత్రాలను అందజేయనున్నారు. జిల్లాలో మొత్తం 601 పోస్టులకు గాను 465 మంది ఉపాధ్యాయులకు నియామక ఉత్తర్వులను ఇవ్వనున్నారు. మిగిలిన 136 నియామకాలకు సంబంధించి కోర్టు కేసులు ఉన్న కారణంగా వాటిని తాత్కాలికంగా వాయిదా వేశారు. డీఎస్సీ-2024 ఫలితాలకు సంబంధించి ఈనెల 1 నుంచి 5వ తేదీ వరకు ఎంపికైన అభ్యర్థుల 1/3 నిష్పత్తిలో ధృవ పత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారులు పరిశీలించారు. 1/1 నిష్పత్తిలో మెరిట్ జాబితాలను ఉన్నతాధికారులకు జిల్లా అధికారులు పంపించారు. జాబితాకు అనుగుణంగా బుధవారం హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయనున్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి 465 మందిని హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులలో తీసుకువెళ్లేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుంచి బస్సులలో నూతన ఉపాధ్యాయులను హైదరాబాద్‌కు తీసుకెళ్లనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్ తెలిపారు.

దసరాలోపు కొత్త టీచర్లు..

ఉమ్మడి జిల్లాలో 601 పోస్టులకు గాను సుమారు 7వేల మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఇటీవల డీఎస్సీ ఫలితాలను విడుదల చేయగా 1/3 పద్ధతిలో అర్హుల జాబితా ప్రకారం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేశారు. దసరాలోపే నియామక ఉత్తర్వులు ఇస్తామని సీఎం ప్రకటించగా బుధవారం నూతన ఉపాధ్యాయులకు నియామక ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఉమ్మడి జిల్లాలో నూతన ఉపాధ్యాయుల్లో 121 మంది స్కూల్ అసిస్టెంట్లు, 344 మంది ఎస్జీటి, లాంగ్వేజ్ పండిత్, పీఈటీలు ఉన్నారు. మరో 136 మంది ఎస్జీటీ స్పెషల్ కేటగిరి టీచర్ల నియామకానికి సంబంధించి కోర్టు కేసుల కారణంగా వాటికి బ్రేక్ పడింది. బుధవారం నియామక ఉత్తర్వులు ఇవ్వనుండగా ఆ కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరనున్నారు. ఇటీవల విద్యాశాఖలో జరిగిన బదిలీలలో చాలా మంది ఉపాధ్యాయులు బదిలీ అయినప్పటికీ రిలీవర్లు లేక వారు అక్కడే ఉండిపోయారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 465 మంది నూతన టీచర్ల నియామకం కానున్న నేపథ్యంలో రిలీవ్ కాని టీచర్లు రిలీవ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఎస్సారెస్పీ నాలుగు గేట్ల ఎత్తివేత



మెండోర, అక్టోబరు 8: శ్రీరాంసాగర్‌ప్రాజెక్టు నాలుగు వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి 12వేల 496క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని ప్రాజెక్టు ఏఈఈ రవి తెలిపారు. ప్రాజెక్టు నుంచి వరదకాలువ ద్వారా 12వేల క్యూసెక్కులు, కాకతీయ కాలువకు 6వేల800క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి 1200క్యూసెక్కులు, లక్ష్మికాలువకు 150క్యూసెక్కులు, సరస్వతి కాలువకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆవిరి రూపంలో 709క్యూసెక్కుల నీరు విడుదల కొనసాగుతోంది.

పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

● సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు పీపీ వావా



సమావేశంలో మాట్లాడుతున్న సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు పీపీ వావా

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: అనునిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమై ఉండే పారిశుధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యం ఇవ్వాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు పి.పి. వావా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడ కూడా మ్యానువల్ స్కావెంజర్లు లేరని 1993 నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలలో 530 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్తను సేకరించి వాహనాల ద్వారా డంప్ యార్డులకు తరలిస్తున్నారని కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వారి పిల్లలకు బెస్ట్ అవలెబుల్ స్కీమ్ కింద కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ పథకం కింద విదేశాల్లో విద్య కోసం రూ.20లక్షల వరకు ఆర్థిక చేయూత అందిస్తున్నామన్నారు. కాగా సఫాయి కర్మచారీలకు సంబంధించి గత 17 సంవత్సరాల కాలం నుంచి ఎలాంటి అట్రాసిటీ కేసులు నమోదు కాలేదని సీపీ కల్మేశ్వర్ తెలిపారు. 2010లో చివరి అట్రాసిటీ కేసు నమోదైందని ఇద్దరు బాధితులకు నష్టపరిహారం సైతం ఇప్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పి.పి.వావా మాట్లాడుతూ.. మ్యానువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలని వారి పునరావాసానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అపరిశుభ్రత వాతావరణంలో విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, బీమా సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు వర్తించేలా చూడాలన్నారు. అంతకుముందు నగర పాలక సంస్థలో పారిశుధ్య కార్మికులకు అమలు చేస్తున్న కార్యక్రమాలను, సేఫ్టీ కిట్‌లను పరిశీలించారు. కమిషన్ సభ్యుడి వెంట కేంద్ర సామాజిక న్యాయ విభాగం సభ్యుడు గిరేందర్‌నాథ్, కోఆర్డినేటర్ చరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

హిందీ వర్షన్

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం


MASS JATHARA



వరంగల్ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | మహబూబ్‌నగర్ | ఖమ్మం | మెదక్ | కరీంనగర్ | రంగారెడ్డి | నల్గొండ | రాయచూర్

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
టివోలి - సికింద్రాబాద్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రామ్ 70 ఎ/సి - వరంగల్ | ఎస్ఆర్ శ్రీనివాస - మంథని | జెమిని - మంచిర్యాల | భువనేశ్వరి 70 - విజా
శ్రీదేవి - హన్మకొండ | శ్రీరామ్ శ్రీనివాస - సుల్తానాబాద్ | మల్టిప్లెక్స్ - గద్వాల్ | సీతారామ 70 - ఇల్లందు
కృష్ణ క.మం - జనగాం | నటరాజ్ 70 - నిజామాబాద్ | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర - మిర్యాలగూడ
సాయిరాం - ఖమ్మం | గీత - నిజామాబాద్ | పరమేశ్వరి - షాద్‌నగర్ | విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
సాయికృష్ణ - కరీంనగర్ | వేణు - నిజామాబాద్ | హరిహర - జమ్మికుంట | శాంతమహల్ - తాండూర్
SVC ప్రతిమ - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | రామకృష్ణ - నాగర్‌కర్నూల్ | వెంకటేశ్వర 70 - కోదాడ
శ్రీనివాస - కరీంనగర్ | బృందావన్ 70 - ఆర్మూర్ | శ్రీనివాస 70 - సిద్దిపేట | విష్ణురాం సినిమాస్ - కోదాడ

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
టివోలి - సికింద్రాబాద్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 సోమ - మల్లాపూర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | వేణుమాల్ - నిజామాబాద్ | జెమిని - మంచిర్యాల

విజయదశమి శుభాకాంక్షలతో

రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే) 7.30,11.15,2.30,6.15,9.45
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45am
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 2.30,9.30
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 11.00,6.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,9.45,12.35,3.50,7.15,10.30 తమిళ్: 9.00,9.45,10.15,1.00,4.15,7.30,10.45
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 8.45,9.10,9.35,12.25,3.30,4.10,7.10,7.35,10.45 తమిళ్: 8.45,9.10,6.35,12.25,3.30,4.10,7.10,7.35,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,12.45,3.00,6.30,10.00
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,11.30,3.00,6.30,10.00,10.30
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,12.10,2.30,3.40,6.00,7.10,9.30,10.40
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.10,12.10,3.40,5.10,7.10,10.40 తమిళ్: 2.40,9.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,11.40,1.00,4.20,7.40,11.00
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.40,11.40,1.00,4.20,7.40,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.40,11.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.10,1.25,4.40,7.55,11.10
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00

GLOBAL CINEMAS RELEASE



ADVANCE BOOKINGS ARE NOW OPEN

ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

రెంజల్,అక్టోబరు 8: బోధన్ ఎమ్మెల్యే, మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డిని మంగళవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్ యాదవ్, గైని కిరణ్, లోక కృష్ణ, గౌతం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

GLOBAL CINEMAS RELEASE

DASARA BLOCK BUSTER



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am
INOX జీవికె - మదీనాగూడ 4.35pm
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 9.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 6.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

BGM STUDIO RELEASE

SUPER HIT నేడే చూడండి



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATES (200/- 250/-)

జిల్లా అంతటా ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



కోటగిరిలో సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు



భీమ్‌గల్‌లో ..



దుర్గాదేవి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

కోటగిరి,అక్టోబరు 8: దేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. కోటగిరి మండల కేంద్రంలోని విఠలేశ్వర మందిరంలో శ్రీ సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగిరి, పొతంగల్,హెగ్డోలి గ్రామాలలో దేవినవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి.అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

మోర్తాడ్: మండలంలోని ఒడ్యాట్ గ్రామంలో దుర్గాదేవి మండపం వద్ద చండీహోమం నిర్వహించారు. పురోహితులు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ఎత్తున జరిగిన చండీహోమంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి మండప సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని మండలంలోని కోనాపూర్‌లో జైభవాని దుర్గామాతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంతకుముందు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా అర్చకులు భానుప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గామాతను అన్నపూర్ణదేవి అవతారంలో అలంకరించారు. జైభవాని దుర్గామాతా ఉత్సవ కమిటీ సభ్యులు చిన్నారెడ్డి, పరమేష్, సంజీవ్, రమేష్,లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, అంజయ్య, మహేష్, నందు, నరేష్, జలందర్ గ్రా మస్తులు ప్రజాప్రతినిదులు, మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారి ప్రత్యేక పూజాల్లో, అన్నప్రసాద కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్, బాల్కొండ మండలాల్లోని ఆయా గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఆరవ రోజు మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా దేవికి పిండి వంటలు, అల్లంగారెలు, పునుగులతో నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా మండపంలో దుర్గాదేవికి నిమ్మకాయల దండను అలం కరించి, అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు అమ్మవారికి కుంకు అర్చన, నవగ్రహ పూజ, కలశపూజ, తీర్థప్ర సాదాలు అందజేశారు. ఆయా గ్రామాల్లో మండపాలలో అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రుద్రూరు: రుద్రూరు మండలంతో పాటు వివిధ గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రుద్రూరులో ప్రత్యేక అలంకరణలో భాగంగా మంగళవారం మహాలక్ష్మీ రూపంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం వివిధ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా రాణంపల్లి గ్రామంలో దురాదేవి సరస్వతీ మాతా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.

భీమ్‌గల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భీమ్‌గల్ మండల కేంద్రంలోని అయ్యప్పనగర్ కాలనీలో అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం దుర్గాదేవి మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు నంబి మహేష్ ఆధ్వర్యంలో ,తీర్థప్రసాద వితరణ, దంపతులచే హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పనగర్ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలోని దాస్ హనుమాన్ మందిరం దగ్గర, నయాబాదిలో నెలకొన్న దుర్గామాతా మండపాల వద్ద మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, దుర్గాదేవి శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కర్యాక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పులి శ్రీనివాస్ రావు, బిల్లా రాంమోహన్, శంకర్ నాయుడు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

మెండోర, అక్టోబరు8: మండలంలో పోచంపాడ్ జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం లో బతుకమ్మ సంబరాలను విద్యుత్ మహిళ ఉద్యోగులు సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో దుర్గామాతకు పూ జలు నిర్వహించి బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. అనంతరం రంగు రంగు పూలతో అందంగా బతుకమ్మని పేర్చి పాటాలు పాడుతూ ఆడిపాడు తూ సంబరాలు జరుపుకున్నారు. పిల్లపాపలతో సందడి చేశారు.ఈ కార్యక్ర మంలో పుష్ప, వాణి, మంజుల, స్వాతి, జయ, శ్యామల, మేఘన, హేమలత, శృతిమ, సుభద్ర సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బోధన్‌రూరల్,అక్టోబరు 8: బోధన్ మంజీర సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. మంగళవారం ఎటువంటి అనుమతులు లేకుండా మూడు ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాయని పకడ్బందీ సమాచారంతో రెవెన్యూ అధికారులు నాగన్‌పల్లి గ్రామ శివారులో అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. వారి వద్ద ఎలాంటి పత్రాలు లభించకపోవడంతో పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా బోధన్ తహసీల్దార్ విఠల్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు ఉంటేనే ఇసుక రవాణా చేయాలని, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

వినోదంతో విద్యార్థులకు ఎంతో మేలు

సిరికొండ అక్టోబరు 8: వినోదం పరిజ్ఞానంతో విద్యార్థులకు మంచి భవిష్యతు ఉంటుందని మోడల్‌స్కూల్ వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఇందూర్ ప్రశాంత్ చెప్పారు. మోడల్ స్కూల్ మరియు కళాశాలలో చదివుచున్న విద్యార్థులకు వృత్తి విద్యా ప్రాక్టీకల్లో భాగంగా మంగళవారం సిరికొండలో గల ఫొటో స్టూడియోలో కెమెరా గురించి వివరించడంతో పాటు వాటి విడి భాగాలు, ఫొటోగ్రఫీ గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థులకు వివిధ అంశాల్లో పరిజ్ఞానాన్ని నేర్పిస్తున్నట్లు చెప్పారు. ప్రయోగ పూర్వకంగా నేర్పించడం వల్ల విద్యా ర్థులకు నిజా జీవితంలో సొంతంగా నిలబడే విధంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు.

బోధన్ రైతుదాబాలో ఒకరి మృతి

బోధన్‌రూరల్,అక్టోబరు 8: బోధన్ పట్టణంలోని ద్యాకం గల్లీకి చెందిన దూపల్లి బాలయ్య(40)అనే వ్యక్తి సోమవారం స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి వస్తానని భార్యకు చెప్పి వెళ్లాడని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. బాలయ్య స్నేహితులైన గుండ్ల సాయికుమార్, ధ్యాకం శ్రీకాంత్‌లతో కలిసి మద్యం సేవించి రైతుదాబాలో అన్నం తినడానికి వెళ్లాడన్నారు. అన్నం తినే సమయంలో స్పృహ తప్పి పడిపోగా ఇద్దరు స్నేహితులు ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుడి తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నామన్నారు. సీసీ పుటేజీల ద్వారా అన్ని కోణాల్లో పరిశీలించి మృతికి గల కారణాలను వెల్లడిస్తామన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బోధన్‌రూరల్,అక్టోబరు 8: మండలంలోని కొప్పర్గ గ్రామానికి చెందిన మేకల నాగేష్(40)అనే వ్యక్తి మంగళవారం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. గతంలో మేకల నాగేష్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడని వ్యవసాయంలో నష్టం రావడంతో మద్యం తాగుతూ అప్పుల పాలయ్యాడన్నారు. మద్యం మత్తులో విషయం తాగిచనిపోతానంటూ కుటుంబ సభ్యులకు బెదిరించేవాడన్నారు.ఈక్రమంలో మంగళవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు.

బతుకమ్మ ఘాట్ వద్ద హైమాస్ లైట్ ఏర్పాటు

సిరికొండ అక్టోబరు 8 : బతుకమ్మ ఘాట్ వద్ద మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేసేటప్పుడు ఇబ్బందులు పడకుండా ఉండడానికి సిరికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దేగాం సాయన్న హైమాస్‌లైట్‌ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు కొలి ప్యాక రాజ్‌కుమార్,జొరిగే ప్రేమ్‌కుమార్, దు ప్పూరి భాస్కర్‌రెడ్డి,వంచ భాస్కర్ రెడ్డి,అన్నెల తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శన

నిజాంసాగర్, అక్టోబరు 8: ప్రాజెక్టు మంగళవారం రిటైర్డ్ ఇంజనీరింగ్ అ. దికారుల బృందం సందర్శించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు వర ద గేట్ల మాన్యువల్‌తో పాటు గేట్లను పరిశీలించారు. ఇంగ్లాండ్ సాం కేతిక పరిజ్ఞానంతో నిర్మాణం చేపట్టిన నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు మా న్యువల్ పద్ద తిలో ఉండటం పట్ల సమస్యలు తలెత్తాయని ఆ సమస్యలను అ ధిగమించి ఎప్పటికప్పుడుఇంజనీర్ అధికారులతో సల హాలు, సూచనలు పొ ందాలని సూచించారు.ఇంజనీర్ మెకానికల్ ఎస్పీ, ఈఈ సోలమన్‌లు ఉన్నాయి.

నేడు 120 క్వింటాళ్ల బియ్యం వేలం

మోర్తాడ్, అక్టోబరు8: మోర్తాడ్ మండల కేంద్రంలో తహసీల్దార్ కా ర్యాలయంలో బుధవారం అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ 120క్వింటాళ్ళ 50 కిలోల బియ్యంను వేలం వేస్తున్నామని తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు బియ్యం వేలం వేస్తున్నామని, వేలంలో పాల్గొనే వారు రూ.1000 ధరవత్తు చెల్లించేందుకు సిద్ధపడి హాజరుకావాలని కోరారు. ఈ వేలం ఉదయం 11గంటలకు ఉం టుందని తెలిపారు.

కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఎడపల్లి, అక్టోబరు8: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ ధన్వాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రూ.58 లక్షల 6వేల 728లకు గాను చెక్కులను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, లింగం, భాస్కర్ రెడ్డి, సాయికుమార్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

మోర్తాడ్, అక్టోబరు8: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం ప్రయాణికులకు షీటీం సైబర్‌నేరాలు, మోసాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శంకర్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, పృధ్వీరాజ్, కంట్రోలర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫత్తేపూర్‌లో తాగునీరు రాక ఇబ్బందులు

బోధన్‌రూరల్,అక్టోబరు 8: సాలూర మండల కేంద్రం సమీపంలోని ఫత్తేపూర్ గ్రామంలో 20రోజులుగా తాగడానికి మంచినీళ్ల రావడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం గ్రామస్థులు మాట్లాడుతూ తలపునే మంజీర నది పరవళ్లు తొక్కుతున్న తాగడానికిమాత్రం గ్రామస్థులకు ఎక్కడ మంచినీళ్లు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్ ఎంపీడీవోకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించాలన్నారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

నాగిరెడ్డిపేట, అక్టోబరు 8 : మండలంలోని పెద్ద ఆత్మకూరు గ్రామానికి చెందిన నాయికోటి కిష్టయ్య (55) మంగళవారం జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు. నాయికోటి కిష్టయ్య కుటుంబం గ్రామానికి చెందిన వంగరి ప్రభువులువద్ద పౌల్ట్రీ ఫాం లీజుకు తీసుకుని పని చేస్తూ జీవిస్తున్నారు. కిష్టయ్య సోమవారం సరాత్రి పౌల్ట్రీ ఫాం వద్ద పడుకునేందుకు వెళ్లిన ఆయన ఉదయం తిరిగి ఇంటికి రాలేదన్నారు. అతని కోసం గాలించగా గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అప్పుల బాధతో ఐలాపూర్ సొసైటీ డైరెక్టర్ ఆత్మహత్య



రాజలింగం(ఫైల్)

నందిపేట,అక్టోబరు8: మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గాధారి రాజలింగం(54) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ హరిబాబు తెలి పారు. మండలంలోని వెల్మల్ గ్రామానికి చెందిన రాజలింగం అప్పులు చేసి ఇళ్లకట్టడం వలన అప్పులు పెరిగి,ఒత్తిడి రావడంతో ఈనెల 4న మధ్యాహ్నం మద్యం మత్తులో ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందును తాగిఆత్మహత్య యత్నం చేశాడు.చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తర లించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి గాదారి రాజలింగం మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు.మంగళవారం మృతుని కుమారు గాదారి సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిబాబు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

భీమ్‌గల్, అక్టోబరు 8: పట్టణంలోని నందిగల్లీ వద్ద ప్రధాన రహదారిపై బొలెరో వాహనం ఢీకొని నిశ్వంత్(7) బాలుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వేల్పూర్‌కు చెందిన మోహన్ నందిగల్లీలో అద్దెఇంట్లో నివాసముంటున్నారు. మంగళవారం సాయంత్రం వేళ తన కుమారుడు నిశ్వంత్ రోడ్డు దాటుతుండగా భీమ్‌గల్ నుంచి ముచ్కూర్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు 108అంబులెన్స్‌లో స్థానిక శివసాయి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలప డంతో ఆర్మూర్ లైఫ్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

పసుపు వాగు వద్ద శవం లభ్యం

బోధన్‌రూరల్,అక్టోబరు 8: బోధన్‌లో కత్తి పోచయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు బోధన్‌పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కత్తి అబ్బయ్య తండ్రి కత్తి పోచయ్య బోధన్ మున్సిపాలిటిలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 3వ తేదీన ఒంటి గంట సమయంలో ఉద్యోగానికి వెళ్తున్నానని చెప్పి మృతుడి కుమారుడు అబ్బయ్య ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. జీతం బకాయిలు రావాల్సి ఉందని తన తండ్రిని తన బావ బోధన్ మున్సిపాలిటీ ఆఫీస్‌కు వెళ్లి రావాల్సిన వేతనాల గురించి ఆరా తీశారన్నారు. అనంతరం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో లయన్స్ క్లబ్ దగ్గర వర్ని వెళ్లే ఆటోను ఎక్కించాడన్నారు. తన తండ్రి తిరిగి వర్నికి రాలేదని అతడి కొరకు గాలించగా సోమవారం రాత్రి పసుపు వాగు పొలాల దగ్గర కుళ్లిపోయిన స్థితిలో శవమై కనిపించాడన్నారు. చిన్న అబ్బయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఎల్లారెడ్డిలో రోగులపై సిబ్బంది దాడి

ఎల్లారెడ్డి, అక్టోబరు 8 : ఆసుపత్రికి వచ్చే రోగులకు సౌకర్యాలతో పాటు వైద్యం అందించాల్సింది పోయి రోగులపై దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఎల్లారెడ్డిమండలంలోని ఆజామాబాద్ గ్రామానికి చెందిన సాయిలు అనే వృద్ధుడు కీళ్ళ నొప్పులతో బాధపడుతూ ఆయన భార్యతో కలిసి సోమవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఓపీ రాయించుకుని ఉండగా అప్పటికీ వైద్యులు రాకపోవడంతో ఆసుపత్రి బయట ఆవరణలో కూర్చున్నారు. అనంతరం వైద్యుల కొరకు ఆసుపత్రిలోకి వెళ్లి డాక్టర్ వద్దకు తమను తీసుకెళ్లాలని సిబ్బందిని కోరగా డాక్టర్ వచ్చి చాలా సేపు అవుతుంది మీరు ఇప్పటి వరకు ఎక్కడికి వెళ్లారని సిబ్బంది దురుసుగా మాట్లాడుతూ సమా ధానం ఇచ్చారు. దీంతోమాటకు మాట తిరిగి తోపులాట జరిగిందని, అనంతరం సిబ్బంది రోగి సాయిలుపై దాడి చేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపైవిచారణ జరిపిచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

AJC CLASSIFIEDS

పాస్‌పోర్ట్ పోయినది

ఆటోనగర్ శైబానగర్ నుండి సైలానిసగర్‌కు 25-09-2024 రోజున ఇల్లు ఖాళీ చేసే సమయములో నాయొక్క పాస్‌పోర్ట్ ఎక్కడో పడిపోయినది. పేరు MOHAMMED ABDUL KHADER, పాస్‌పోర్ట్ నెం. F6248465 గలది ఎవరికైన దొరికితే నం. 9010983982
AJZ

WANTED

» పర్మినెంట్ హోమ్ డేటా ఎంట్రీ: ప్రముఖ ఔట్ సోర్సింగ్ సంస్థ నందు ఇంటి వద్ద ఉండి పార్ట్/ ఫుల్ టైం ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు Laptop / Desktop, స్మార్ట్ ఫోన్ ఉన్నవారు కావలెను. సంప్ర: 86391 64246
AJB -533

CHANGE OF NAME

I, ANUGU NAMRATHA D/O SRIDHAR REDDY (OLD NAME) H.NO. 5-3-175, KAMAREDDY. DT: KAMAREDDY TS., HAVE CHANGED MY NAME IS ANUGU NAMRATHA REDDY D/O SRIDHAR REDDY (NEW NAME)
AJZ

CHANGE OF NAME

I, AKULA GOUTHAMI (OLD NAME) R/O H.NO:3-47, LAKHORA, VELPUR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS DASARI VASAVI (NEW NAME) W/O DASARI NAGESHWAR
AJZ

CHANGE OF NAME

I,ABDUL GAFFAR S/O ABDUL SATTAR (OLD NAME), NOW I AM CHANGE MY NAME AS MOHAMMED ABDUL GAFFAR S/O ABDUL SATTAR (NEW NAME), R/O 2-122/2, THIRMANPALLY (VILLAGE), INDALWAI (MANDAL), DIST.NIZAMABAD T.S.
AJZ

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దాని వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిపిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282, కామారెడ్డి : 9985411453


హైదరాబాద్‌లో మాజీ సీఎం చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 8: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున ఎంఆర్‌వో కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ ఇచ్చిన సూచన ప్రకారం నెలకు 26వేలు కనీస వేతనం అమలు చేయాలని అదే విధంగా కేటగిరిల వారిగా వేతనాలను ఇవ్వాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రచారం సమాన పనికి సమాన వేతనం అమలు జరపాలని ప్రధానంగా ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేకమార్లు మున్సిపల్ కమిషనర్‌కు, అధికారులకు తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు నెలనెలా ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, సంవత్సరానికి రెండు జతల చెప్పులు, బట్టలు ఇవ్వడంలో నిర్లక్ష్యం కనబరుస్తున్నారని అన్నారు. బట్టలు కుట్టుకూలీ కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. మరణించిన కార్మికులకు 20వేలు దహనసంస్కారాలకు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని అమలు జరపడం లేదన్నారు. అధికారులు కార్మికుల పట్ల వైఖరి మారాలని సమస్యలను ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి, ఏక్‌నాథ్, సంతోష్‌సింగ్, మోహన్, సూరరవి, గంగ శంకర్, శ్రావణ్, వెంకటేష్, మహేష్, సదానంద్, లక్ష్మణ్, నరేష్, సంతోష్‌గౌడ్, ఎల్లయ్య, రాము, వినోద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

నగరంలో అభివృద్ధి పనుల ప్రారంభం

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: నగరంలోని పలు డివిజన్‌లలో అభివృద్ధి పనులను మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. నగర మేయర్ నీతూకిరణ్‌తో కలిసి ఆయన పలు పనులకు భూమిపూజ చేశారు. నగరంలోని 36వ డివిజన్ రావూజీ సంఘం స్కూల్ వద్ద, 43వ డివిజన్ సుభాష్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి నగరంలోని కంఠేశ్వర్ బ్యాంక్ కాలనీలో 10లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ ఫండ్ కింద ప్రతీ డివిజన్‌కు 10లక్షలు మంజూరు అయ్యాయని నగర అభివృద్ధికి, సుందరీకరణకు తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు డివిజన్‌కు మరో 10లక్షల నిధులు విడుదల చేయాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ మాస్టర్ శంకర్, 43వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతిరెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కళలు మానసిక వికాసానికి మెట్లు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 8: కళలు మానసిక వికాసానికి మెట్లు అని కళాప్రదర్శన సమాజంలో శాంతిని స్థాపిస్తాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం అందెల రవళి నాట్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నాట్యోపాసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందూరు జిల్లా కళాకారులకు కొదవ లేదని కళలను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడూ ముందుంటానని అన్నారు. నాట్య గురువు సాయి రవళి నాట్య వ్యాప్తికి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రసిద్ధ నర్తకీమణీ నాట్యగురువు వెంపటి ప్రియాంక లాంటి గొప్ప కళాకారిని జిల్లాకు తీసుకురావడంతో పాటు ఆమెచేత ప్రదర్శన ఇప్పించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంగీత పాఠశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు నాట్యం, సంగీతంలలో శిక్షణ పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కూచిపూడి విభాగం హెచ్‌వోడి దేవులపల్లి ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే పూజలు

మోపాల్, అక్టోబరు 8: రూరల్ మండలం పాల్దా గ్రామ సమీపంలోని మహాలక్ష్మి ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పూజలు చేశారు. గ్రామానికి వచ్చిన ఆయనను స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని సన్మానించారు.

భీంగల్‌లో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలి

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం గిరిజన వసతి గృహాన్ని ఎత్తివేయడం జరిగిందని ఆ వసతి గృహంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డితో కలిసి జిల్లా బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షుడు భూక్యాచంద్రు నాయక్ మంగళవారం ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ ప్రాంతంలో గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్నారని గిరిజన వసతిగృహం ఎత్తివేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కావున గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో హర్యానా ఫలితాలే పునరావృతం'

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: తెలంగాణలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంగళవారం హర్యానాలో వచ్చిన ఫలితాలే పునరావృతం అవుతాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఒక ప్రకటనలో తెలిపారు. హర్యానా రాష్ట్రంలో బీజేపీపై వ్యతిరేకత ఉందని అసత్య ప్రచారం చేసినప్పటికీ రైతులు, జాట్లు, మైనార్టీలు కాంగ్రెస్, ఇతర పార్టీలను నమ్మకుండా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వానికి విశ్వాసం చూపారని ఆయన అన్నారు. రెండు రాష్ట్రాల్లో పోటీ చేసిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఖాతా తెరవలేదని త్వరలో జరగబోయే ఢిల్లీ ఎన్నికల్లోనూ ఈ ఫలితాలే పునరావృతం అవుతాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జమ్మూ డివిజన్ ప్రజలు పూర్తిగా ఆర్టికల్ 370 రద్దుకు మద్దతు తెలుపుతూ బీజేపీకి అండగా నిలిచి అధిక స్థానాల్లో గెలిపించారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి అధిక శాతం ఓట్లను సాధించిందన్నారు. త్వరలో రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో హర్యానా ఫలితాలు పునరావృతం అవుతాయని అన్నారు.

13 నుంచి నిజామాబాద్ మీదుగా కాజీపేట-దాదర్ రైలు

● ఇటీవలే కేంద్ర మంత్రిని కలిసి కోరిన ఎంపీ అర్వింద్

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: గత తొమ్మిది నెలల నుంచి అయోధ్య ప్రయాణికుల కోసం రద్దు చేయబడిన కాజీపేట - దాదర్ (07195/96) రైలు ఎట్టకేలకు ఈనెల 13 నుంచి మళ్లీ పునఃప్రారంభం కానుంది. దీంతో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్, నిజామాబాద్ ప్రాంతాల నుంచి వివిధ పనుల అవసరాల కోసం ముంబై వెళ్లనున్న ప్రయాణికుల బాధలు తప్పనున్నాయి. గత తొమ్మిది నెలల నుంచి రద్దు చేయబడ్డ ఈ రైలు తిరిగి నడపాలనే డిమాండ్ ప్రజల నుంచి రావడంతో ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇతర ఉన్నతాధికారులను పలుమార్లు కోరగా ఈనెల 13నుంచి రైలును పునఃప్రారంభించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ రైలును నిరంతరం నడపాలని ఎంపీ అర్వింద్ రైల్వే అధికారులతో పట్టుబట్టడంతో ఎంపీ కోరిక మేరకు 2025 జనవరి 30 వరకు పొడగిస్తున్నట్లు రైల్వే అధికారులు తాజాగా ఉత్తర్వులు ఇచ్చారు. తాజా ఉత్తర్వుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైలు పునరుద్దరణకు కృషి చేసిన ఎంపీ అర్వింద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సెర్చ్ కమిటీ సమావేశం పూర్తి

డిచ్‌పల్లి, అక్టోబరు 8: తెలంగాణ విశ్వవిద్యాలయంలో నూతన వీసీ నియామకం కోసం మంగళవారం సచివాలయంలో సెర్చ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, ఆయా యూనివర్సిటీల అధికారులు సెర్చ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. వీసీగా ఎవరిని నియమించారో వెల్లడించలేదు. ఆ వివరాలను సీల్డ్ కవర్‌లో ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది.

విద్యుత్ శాఖ బదిలీలకు తాత్కాలిక బ్రేక్

సుభాష్‌నగర్, అక్టోబరు 8: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీ ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. బదిలీల ఉత్తర్వులు 7వ తేదీన రావాల్సి ఉండగా మంగళవారానికి కూడా విద్యుత్ బదిలీల ప్రక్రియ పూర్తి కాలేదు. ఇప్పుడు అప్పుడు అంటూ పవర్ హౌజ్ కంపౌండ్ కార్యాలయంలో పుకార్లు వినిపిస్తున్నప్పటికీ బదిలీ ప్రక్రియపై స్పష్టత లేకుండాపోయింది. ఎప్పుడు వస్తాయనేది ఉన్నతాధికారులు సైతం బయటకు చెప్పకపోవడంతో ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో ప్రమోషన్లు, అకౌంట్స్ విభాగంలో ప్రమోషన్లు ఉండటంతో బదిలీలకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. సీఎండీ బుధవారం బదిలీల ప్రక్రియకు పచ్చజెండా ఊపనున్నట్లు సమాచారం. బదిలీల ప్రక్రియ ప్రమోషన్ల తర్వాతే ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. 7వ తేదీన రావాల్సిన బదిలీల ప్రక్రియ 8వ తేదీ అయిపోయినా బదిలీల ప్రక్రియ మొదలు పెట్టలేదు. వెబ్ ఆప్షన్లు ఇవ్వడంతో బదిలీ ప్రక్రియ సజావుగా సాగుతుండనగా బదిలీల ప్రక్రియ ఎందుకు ఆగిందో ఉద్యోగుల్లో అంతుచిక్కడం లేదు.

పంటనష్టం ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: ఇటీవల ఆగస్టులో జిల్లాలో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు సంబంధించి పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు జీవో నంబరు 31ని విడుదల చేశారు. ఈ మేరకు పంట నష్ట ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అర్వింద్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. నిజామాబాద్ జిల్లాకు సంబంధించి 863.32 ఎకరాలలో పంటనష్టం జరుగగా 676 మంది రైతులకు 86లక్షల 38వేల ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేశారు. నష్టపోయిన రైతులకు వారి వారి బ్యాంక్ ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీని అధికారులు జమ చేయనున్నారు.

రేషన్ డీలర్ల నియామకంలో అవకతవకలపై ఫిర్యాదు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 8: రేషన్ షాపుల కేటాయింపులో అక్రమాలు జరిగాయని కొంత మంది మంగళవారం నిజామాబాద్ ఆర్‌డివో రాజేంద్ర కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మాక్లూర్ మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన రేషన్ షాపును వల్లభాపూర్‌కు చెందిన వారికి కేటాయించారని అదేవిధంగా నగరంలోని నార్త్ మండలానికి చెందిన రేషన్ షాపును ఇతరులకు కేటాయించారని బాధితులు ఆర్‌డివోకు ఫిర్యాదు చేశారు. అర్హులకు కాదని అనర్హులకు రేషన్ దుకాణాలు కేటాయించారని బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు. గొట్టుముక్కల గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి చెందిన వారికే రేషన్ షాపులు కేటాయించాలని కోరారు.









